తెలంగాణ శాసనసభ
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 193 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 18 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## సంధ్య థియేటర్ ఘటన : బాలుడు శ్రీతేజ్

# మెదడుకు డ్యామేజి జరిగిందన్న డాక్టర్లు



- డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్స్
- హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట
- రేవతి అనే మహిళ మృతి... ఆమె కుమారుడికి తీవ్ర గాయాలు
- రెండు వారాలుగా చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్

**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సంధ్య థియేటర్ వద్ద పుష్ప-2 ప్రీమియర్స్ సందర్భంగా తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందడం తెలిసిందే. ఈ ఘటనలో ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి గత రెండు వారాలుగా ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. తాజాగా, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లు బులెటిన్ విడుదల చేశారు. ఇవాళ ప్రభుత్వం తరఫున నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా బాలుడు శ్రీతేజ్ చికిత్స పొందుతున్న కిమ్స్ ఆసుపత్రి వద్దకు వచ్చారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్ మెదడుకు డ్యామేజి జరిగిందని బులెటిన్ లో పేర్కొన్నట్టు సీవీ ఆనంద్ తెలిపారు. కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని తెలిపారు. మెదడు దెబ్బతిన్న కారణంగా చికిత్స చాలాకాలం కొనసాగించాల్సి ఉంటుందని డాక్టర్లు చెప్పారని వివరించారు.

## ఓటర్లు ప్రతి ఏడాది ఏదో ఎన్నిక కోసం

# పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదు:

## జమిలిపై రాంనాథ్ కోవింద్



- జమిలి ఎన్నికలు దేశాభివృద్ధికి దోహదపడతాయన్న కోవింద్ »»4లో
- ఓట్ల కోసం ప్రతి ఏడాది నేతలు రావడం పట్ల ప్రజలు విసిగిపోయారని వ్యాఖ్య
- జమిలి వల్ల జీడీపీ అదనంగా 1.5 శాతం పెరుగుతుందని జోస్యం

# హరీశ్‌రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు

**శాసనసభ / హైదరాబాద్ :** శాసనసభను భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తప్పుదోవ పట్టిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. స్పీకర్ అనుమతితో అప్పులపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.శాసనసభ సమావేశాల్లో భాగంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు, భట్టి విక్రమార్క మధ్య వాదన కొనసాగింది.తొలుత భారాస సభ్యుడు హరీశ్‌రావు మాట్లాడుతూ ఆర్‌బీఐ వివరాల ప్రకారం..కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసిందని ఆరోపించారు. ఐదేళ్ల పాలన పూర్తయ్యే సరికి ఈ ప్రభుత్వం చేసిన అప్పు రూ.6.36లక్షల కోట్లకు చేరుతుందన్నారు. భారాస హయాంలో చేసిన అప్పులపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేశారని విమర్శించారు.తమ ప్రభుత్వ హయాంలో రూ.4,17,496 కోట్ల అప్పు చేస్తే.. రూ.7లక్షల కోట్ల పైచిలుకు అంటూ గోబెల్స్ ప్రచారం చేశారన్నారు. దీనిప్రై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చినట్లు తెలిపారు. అప్పుల అంశంపై సభలో ప్రత్యేక చర్చ చేపట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశార.హామీలు నెరవేర్చడం తమకు సమస్యే కాదని ఎన్నికల ముందు భట్టి విక్రమార్క చెప్పారని.. మిగతా »»4లో



# ఆ నిర్మాణాలను కూల్చబోం

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ »»4లో

- హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమన్న రంగనాథ్
- హైడ్రా ఏర్పడిన తర్వాత కట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని వెల్లడి
- హైడ్రా పేదల జోలికి వెళ్లదన్న రంగనాథ్



## ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన

# అప్పు రూ. 1,27,208 కోట్లు



- భవిష్యత్తులో ఆయన సీఎం అవుతారని జోస్యం
- రూ.7 లక్షల కోట్ల అప్పు చేశామని కాంగ్రెస్ అబద్ధపు ప్రచారం చేసిందని ఆగ్రహం
- కాంగ్రెస్ సర్కారు ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసిందని విమర్శ

**శాసనసభ / హైదరాబాద్ :** ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులపై శాసనసభలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు.ఏడాది కాలంలో రూ. 52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం కింద తీసుకున్న అప్పులు రూ. 51 వేల 277 కోట్లు.ఈ రోజు ఉదయం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టు కూడా తీసుకున్నాను. మిగతా »»4లో

## లైసెన్స్ ఎందుకు

# రద్దు చేయకూడదు?..

## సంధ్య థియేటర్‌కి షోకాజ్ నోటీసులు

**శాసనసభ / హైదరాబాద్ :** ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 4న రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జరిగిన ఘటనపై లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలంటూ నోటీసులు జారీ చేశారు.**దీనిపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.**




థియేటర్‌కు ఇరువైపులా రెస్టారెంట్‌లు ఉన్నాయని,నటులొస్తే భద్రత కల్పించ లేమని చిక్కడపల్లి పోలీసులు ముందుగానే హెచ్చరించినట్టు ఓ రిపోర్టు సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే వైరల్ అయింది.

# స్ఫూర్తి

## ఏమో ......

ఏమో ....
ఒక మనిషి లో ఎందరో మనుష్యులుండవచ్చు
జలాశయములో  చేతులు ముంచిన
జలం ప్రాపించినట్లు
దుష్టులను మనలో కలుపుకుంటే
దుష్టత్వము కలుగుతుంది

ఏమో...
ఒక మనిషిలో ఎందరో మనుష్యులుండవచ్చు

నీవూ నీ పుత్రుడి లో వుండవచ్చు
నీవూ నీ మిత్రుడి లో కూడా వుండవచ్చు
నీవూ నీ తోటి జనుల మనస్సులోండవచ్చు
నీవూ నీ సన్నిహితుల విశ్వాసంలో వుండవచ్చు
ఒక్కోసారి శత్రువుల ఈర్ష్యలోనూ

ఏమో....
ఒక మనిషిలో ఎందరెందరో
మనుష్యులుండవచ్చు
నీవూ నీది అనుకునే సామర్థ్యం
నీది కాకపోవచ్చు
నీలో వున్న మరెందరిదో కావచ్చు
ఒక్కోసారి నీలో చేరే మనుష్యులదీ కావచ్చు
నీవూ ఎంచుకున్న మనుష్యులదీ కావొచ్చు
ఏమో....
ఒక మనిషీలో ఎందరో మనుష్యులుండవచ్చు

మనిషీలో అనుభవాలు దీపమై దారి చూపవచ్చు
ఒక్కోసారి చురకలు వేయవచ్చు
మనిషి చచ్చిన
అతని అంశ మరో రూపం లో ఉండవచ్చు
నిజానికీ మనుష్యులేప్పుడు చావరు
కాలం తీరేదీ శరీరానికే

అర్థం చేసుకోవాలే కానీ...
ఒక మనిషిలో ఎందరెందరో
మనుష్యులుండవచ్చు

ఐ.చిదానందం
చరవాణి :- 8801444335

## మూసీ అభివృద్ధి అంశంపై ప్రభుత్వంపై

# కవిత ప్రశ్నల వర్షం

- ఇళ్లను కూలగొట్టి... ఈఎంఐలు ప్రభుత్వం చెల్లిస్తుందా? అని నిలదీత
- సభను తప్పుదోవ పట్టిస్తే ప్రివిలేజ్ మోషన్ ప్రవేశపెడతామని హెచ్చరిక
- మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలన్న కవిత

**శాసనసభ / హైదరాబాద్ :** మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో తెలిపారు. దీంతో కవిత ప్రశ్నలు సంధించారు. మూసీ అభివృద్ధి పేరిట ఆ పరివాహక ప్రాంతంలో కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా? అని ప్రశ్నించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోందని, కానీ రూ.4,100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించినట్లు తమకు నిర్దిష్టమైన సమాచారం ఉందన్నారు.




## రాష్ట్రపతి ముర్ముకు

# ఘన స్వాగతం పలికిన సీఎం రేవంత్

- హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- శీతాకాల విడిది కోసం నగరానికి వచ్చిన రాష్ట్రపతి
- ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం మిగతా »»4లో



**శాసనసభ / హైదరాబాద్ :**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. హకీంపేట విమానాశ్రయంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో గవర్నర్, సీఎంతో పాటు మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు.

శాసనసభ తెలుగు దినపత్రిక
బుధవారం 18 డిసెంబర్ - 2024

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డల ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి


ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి

**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 17) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలలో మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ప్రజా సమస్యల పైన చర్చ జరగకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. విలువైన సమయాన్ని వృధా చేయడం ఆయన తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు సంక్షేమ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహాలక్ష్మి పథకం వల్ల గ్యాస్ , ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇండ్లు, సంక్రాంతికి రేషన్ కార్డులు, భూమిలేని నిరుపేదలకు 12 వేలు , కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అప్పుల కుప్పగా చేసిందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాలను సజావుగా సాగేలా చూడాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు సలహా ఇచ్చారు.

# చండూర్ మున్సిపాలిటీ లోని బిజెపి పార్టీ బూతు కమిటీల ఎంపిక పూర్తి అయింది




**చండూర్ డిసెంబర్ 17 (శాసనసభ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు చండూరు మున్సిపాలిటీ లో పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో 215 బూతు అధ్యక్షులు గా మలికేడి రాజేష్ ఖన్నా , 217 బూతు అధ్యక్షులు గా కటకం నరేష్, 219 బూతు అధ్యక్షులు గా చెరుపల్లి కృష్ణ, 220 బూతు అధ్యక్షులు గా గన్నవరం నాగరాజు, 222 బూతు అధ్యక్షులు గా పున్న అరుణోదయ, బూతు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి కోమటి వీరేశం,శక్తి కేంద్రం ఇన్చార్జి సోమ నరసింహ,భూతరాజు శ్రీహరి,సీనియర్ నాయకులు భూతరాజు దేవదాసు, తడకమళ్ల శ్రీధర్,కోమటి ఓంకారం,పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శివ, ఇరిగి కుమార్, గండు శ్రీకాంత్,చిట్టిప్రోలు వెంకటేశం,ఉపేంద్ర చారి, వినోద్,భూతరాజు శ్రవణ్,శ్రవణ్,అనిల్,గణేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ కంపెనీ సొంత ఖర్చులతో తులేకలాన్ లో గ్రంథాలయం ఏర్పాటుకు హామీ

**- ఇంటలిజెన్స్ డిజిపి బత్తుల శివధర్ రెడ్డి, సత్తు వెంకటరమణా రెడ్డి చొరవతో అమెజాన్ కంపెనీ లైబ్రరీ నిర్మాణానికి స్థల పరిశీలన.**



**ఇబ్రహీంపట్నం శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 17 :** ఇబ్రహీంపట్నం మండలం తులేకాలాన్ గ్రామ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి గ్రామ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, విద్యా రంగంలో మంచిగా రాణించి ఉద్యోగాలు సంపాదించాలంటే గ్రామంలో ఒక గ్రంథాలయం ఉంటే బాగుంటుందని భావించి, తెలంగాణ ఇంటలిజెన్స్ డీజీపీ బత్తుల శివదర్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డికి గతంలో వినతి పత్రాలు అందజేయడం జరిగిందని తులేకలాన్ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి అన్నారు. ఈవిషయంపై స్పందించిన శివధర్ రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,అమెజాన్ కంపెనీ వారితో పలుమార్లు సంప్రదింపులు జరిపినందున చివరకు అమెజాన్ కంపెనీ నుండి ఇన్చార్జ్ సురేష్ కుమార్, ఇంజనీర్ (ఏ ఈ )సత్యం, కోఆర్డినేటర్ యాదగిరి తమ కంపెనీఖర్చులతో తులేకలాన్ గ్రామంలో గ్రంథాలయం కట్టించటానికి ఒప్పుకొని మంగళవారం నాడు తులే కలాన్ గ్రామానికి స్థల పరిశీలనకు వచ్చారు. మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి,కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డితో కలిసి స్థలపరిశీలన చేయడం జరిగింది. అలాగే అతిత్వరలో తులేకలాన్ గ్రామానికి గ్రంథాలయం కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈవిషయంపై స్పందించిన మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి గ్రంథాలయ నిర్మాణానికి సహకరించిన పెద్దలందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# పరిశుభ్రత పాటించని రెస్టారెంట్ల కు రూ. 4000/-లు జరిమానం





**చండూర్ డిసెంబర్ 17 (శాసనసభ న్యూస్) :** మంగళవారం రోజు అనగా తేది: 17.12.2024 న చండూరు పట్టణ పరిధిలోని రెస్టారెంట్లు, షాపులలో ట్రేడ్ లైసెన్స్ కు సంబంధించి మున్సిపల్ కమీషనర్ యం.డి. మున్వర్ అలీ తనిఖీ చేసి పరిశుభ్రత పాటించని రెస్టారెంట్లకు రూ.4000/- లు జరిమానా విధించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా తనిఖీలో వార్డ్ ఆఫీసర్స్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, బిల్ కల్లెక్టర్స్, పోలిస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గణిత టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికైన గంజి ఆకాష్




**చండూర్ డిసెంబర్ 17 (శాసనసభ న్యూస్) :** గట్టుపాల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పదో తరగతి చదువుతున్న విద్యార్థి గంజి ఆకాష్. టీఎంఫ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి గణిత టాలెంట్ టెస్ట్ లో(ఇంగ్లీష్ మీడియం )డివిజన్ లెవెల్ లో ప్రధమ బహుమతి పొంది, రాష్ట్ర స్థాయి పోటీకి ఎన్నిక కాబడ్డాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జె.అమృత దేవి,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు అభినందించారు.

# సావిత్రిబాయి పూలే గ్రంధాలయం అభివృద్ధికి కృషి




**చండూర్ డిసెంబర్ 17 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండలం తుమ్మలపల్లి గ్రామంలో సావిత్రిభాయ్ పూలే గ్రంథాలయాన్ని నల్లగొండ జిల్లా బార్ కౌన్సిల్ కార్యదర్శి గిరి లింగయ్య గౌడ్,మంచుకొండ రమేష్,ఐతరాజు మోహన్,భువనగిరి రవికుమార్ సందర్శించారు. అనంతరం వారు శాసనసభ ప్రతినిధితో మాట్లాడుతూ చిన్న విలేజిలో గొప్ప గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటం నిజంగా గొప్ప విషయమని కొనియాడారు.గొప్ప గొప్ప పుస్తకాలను వెతికి తీసుకువచ్చి ఈ గ్రంథాలయంలో ఉంచటం నిజంగా ఆచార్యం కలిగించాయని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా భావించిన ఉద్యోగస్తులకు ఈ గ్రంథాలయానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గ్రంథాలయాన్ని సందర్శించిన వారిలో గ్రామ గ్రంథాలయ పాఠకులు పోలోజు సత్యనారాయణ చారి,కురుపాటి లక్ష్మణ్,కాశమళ్ల వెంకటయ్య,గాదపాక రాజ్ కుమార్,కురుపాటి లింగ స్వామి,కాశమల్ల కరుణాకర్,మహేశ్వరం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే స్థానిక ఎన్నికల్లో చింతపల్లిలో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు.**



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 17 :** చింతపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన 33, 34 బూత్ కమిటీలు నియమించడం జరిగింది. బూత్ అధ్యక్షులుగా పాలకుర్ల రాజు,మొగిలమోని మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ వచ్చే సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా చింతపల్లి గ్రామంలోని కార్యకర్తలు, నాయకులు సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు చింతపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి పరిపాలన అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారి పరిపాలన చూశారు గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామపంచాయతీలు నడుస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసు కనుక ఈసారి గ్రామస్తులంతా బిజెపికి అవకాశం ఇయ్యాలని గ్రామంలో నిర్ణయించుకున్న విషయం కోడైకుస్తుందని అన్నారు.కావున చింతపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా శ్రమించి గ్రామప్రజల సమస్యల పట్ల స్పందించి గ్రామంలో ఇంటింటికి



నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి గ్రామస్తులకు గడపగడపకు వివరించి గ్రామ ప్రజలకు చేరువ అయ్యి చింతపల్లి గ్రామంలో బిజెపి ప్రజా ప్రతినిధులను గెలిపించుకోవడం కోసం కలిసికట్టుగా పనిచేసి జెండా ఎగురవేయాడమే లక్ష్యంగా కార్యకర్తలు శ్రమించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కుకుడపు రామకృష్ణ ,వెన్నం శేఖర్, మహమ్మద్ జాంగిర్,కుంభం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు మహేష్, కుందేళ్ళ శ్రీశైలం, గజ్జె అభినవ్ ,గంగల వెంకటయ్య, జక్కుల రమేష్ ,రాపర్తి సతీష్,గడ్డి సైదులు, శివర్ల నగేష్ యాదవ్, మొగిలమోని రవి యాదవ్, గడ్డి మహేందర్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టిసిఎస్ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 17 :** తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. టిసిఎస్ ఆదిభట్ల జంక్షన్ ఏరోస్పేస్ మీదుగా నాదర్గుల్ వెళ్లే ప్రధాన రహదారిని సెంట్రల్ లైటింగ్ సిస్టంతో నాలుగు లైన్ల రోడ్డును ఏర్పాటుచేసి, ఈ రోడ్డు మార్గానికి పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత రతన్ టాటా పేరును పెట్టాలని కోరారు. టిసిఎస్ ఆవరణలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన టిజి ఐ ఐసి ఎండి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డికి తెలియపరచగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

# బీటెక్ విద్యార్థి అదృశ్యం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు


అదృశ్యమైన బీటెక్ విద్యార్థి కొత్తగాడి విష్ణు

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 17 :** గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న ఓవిద్యార్థి తప్పిపోయిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ కు చెందిన కొత్తగాడి బాల్రాజ్ కుమారుడైన కొత్తగాడి విష్ణు (17), రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం పరిధిలోని గురునానక్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతూ హాస్టల్ లో ఉంటున్నాడు. విష్ణుకు ఈ నెల 14వ తేదీన తన తండ్రి ఫోన్ కాల్ ఎన్నిసార్లు చేసినా ఎత్తలేదు. అయితే మరుసటి రోజు 15న మళ్లీ కాల్ చేయగా తన స్నేహితుడు కుమారుడు 14వ తేదీ హాస్టల్ నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదని చెప్పాడు.విషయం తెలుసుకున్న తండ్రి ఇబ్రహీంపట్నంలోని గురునానక్ కాలేజీకి వచ్చి తన కొడుకు రాలేదన్న విషయం తన స్నేహితులను అడిగి తెలుసుకున్నాడు. ఆ తర్వాత స్థానిక ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మధు తెలిపారు.

# మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి.**



**రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 17 :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండలాల ప్రత్యేక అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సర్వేయర్లు ఇంటింటికి తిరిగి సక్రమంగా మొబైల్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు ఈ నెలాఖరులోగా వందకు వంద శాతం సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 7674961606కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలియజేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ పరిధిలోని వార్డ్ అధికారిని, గ్రామాలలో ఉండేవారు పంచాయితీ కార్యదర్శిని సంప్రదించి సందేహాలు నివృత్తి తీసుకోవచ్చని అన్నారు.ముందుగా సమగ్ర ఇంటింటి సర్వే, గ్రూప్-II పరీక్షలు విజయవంతంగా నిర్వహించి నందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు.

# లగచర్ల ఘటనపై చర్చకు విపక్షాల పట్టు.. నిరసనల మధ్య 3 బిల్లులకు ఆమోదం



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ సమావేశాలు విపక్షాల నిరసనల మధ్య కొనసాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి.వాయిదా తీర్మానాల కోసం భారాస, భాజపా డిమాండ్ చేశాయి. భారాస, భాజపా సభ్యుల నిరసనల మధ్యే శాసనసభ మూడు కీలక బిల్లులను ఆమోదించింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండానే ఈ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలపడం గమనార్హం. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభ బుధవారానికి వాయిదా పడింది.

శాసనసభ

బుధవారం 18 డిసెంబర్ - 2024

# బిచ్చగాళ్లకు డబ్బులు ఇస్తే..
## ఇక మీరు జైలుకే!



**శాసనసభ / హైదరాబాద్ :** బిచ్చగాళ్లకు డబ్బులు ఇస్తున్నారా? అయితే మీపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. ఇది ఎక్కడో కాదు ఇండియాలోనే. మధ్యప్రదేశ్లోని ఇండోర్‌లో పూర్తిగా భిక్షాటనను నిషేధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.దీనిని 2025 జనవరి 1 నుంచి అమలు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పైలట్ ప్రాజెక్టు కింద ఇండోర్‌ను యాచక రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. యాచకులకు డబ్బులు ఇచ్చే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. బిచ్చగాళ్లకు డబ్బులు ఇస్తున్న వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. దీనిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.

**ఎందుకు ఈ నిర్ణయం?**

కొంతమంది యాచకులు భిక్షాటనను వృత్తిగా మార్చుకున్నారు. అయితే వారికి శాశ్వత నివాసాలు , ఇతర వనరులు ఉన్నాయని అధికారులు గుర్తించారు. కొందరు పిల్లలను ఉపయోగించి భిక్షాటన చేయిస్తున్న ముఠాలు కూడా ఉన్నట్లు విచారణలో తేలింది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది. ఇండోర్ జిల్లా యంత్రాంగం నగరాన్ని యాచకరహితంగా మార్చేందుకు ఈ చర్య తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ పైలట్ ప్రాజెక్టు కింద ఇండోర్‌ను యాచక రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగా దీనిని చేపట్టారు.

**ప్రభుత్వం యొక్క ప్రణాళిక ఏమిటి?**

కొత్త నిబంధనలను అమలు చేయడానికి మార్కెట్లు, దేవాలయాలు మరియు రవాణా కేంద్రాలు వంటి రద్దీ ఎక్కువగా ఉండే బహిరంగ ప్రదేశాలను పోలీసు బృందాలు పర్యవేక్షిస్తాయి. కాబట్టి, మీరు ఇండోర్‌లో ఉంటే లేదా వెళ్లాలనుకుంటే, బిచ్చగాళ్లకు డబ్బులు ఇవ్వడం మానుకోండి. తద్వారా నగరాన్ని యాచకరహితంగా మార్చడంలో సహాయపడుతున్నవారుగా ఉంటారు..

**యాచకులకు ఉపాధిలో శిక్షణ.**

యాచకులకు ఆశ్రయం కల్పించడానికి ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ యాచకులకు ఆరు నెలల పాటు ఆశ్రయం ఇవ్వడంతో పాటు అర్హులైన వారికి వివిధ పనులలో శిక్షణ ఇస్తుంది. అటు నగరాన్ని యాచకరహితంగా మార్చడానికి ప్రజల సహకారం కూడా అవసరం. ప్రజలు బిచ్చగాళ్లకు డబ్బులు ఇవ్వడం మానుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ దేశంలోని ఇతర నగరాల్లో కూడా అమలు చేయబడుతోంది. ఆ నగరాల జాబితాలో ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, లక్నో, ముంబై, నాగ్‌పూర్, పట్నా, అహ్మదాబాద్ ఉన్నాయి. త్వరలోనే ఈ నగరాల్లో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# బీఆర్ఎస్ నేతల నిరసనపై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు



**శాసనసభ /హైదరాబాద్ :** బీఆర్ఎస్ నేతల నిరసనపై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బేడీలు వేశాడు తప్పా కేటీఆర్, హరీష్ బేడీలు వేసుకోలేదన్నారు.కేటీఆర్, హరీష్ దొరతనం మరోసారి బయటపడిందన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. నిరసనలో కూడా బీఆర్ఎస్ నేతల్లో సమానత్వం లేదన్నారు. నిరసనల్లో కూడా తమ దురంకారాన్ని ప్రదర్శించారన్నారు. రైతులకు బేడీలు వేయడంపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదని మంత్రి మండిపడ్డారు. టీఆర్ఎస్ హయాంలో రైతులకు కనీసం పదిసార్లు బేడీలు వేశారన్నారు.కనీసం అప్పుడు అధికారుల మీద చర్యలు లేవని.. రైతులకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయి చర్యలు కూడా తీసుకున్నారన్నారు. సభలో వాళ్ళు పెట్టిన రూల్స్‌పై వాళ్ళే అభ్యంతరం చెప్పడం ఏంటని ప్రశ్నించారు. గతంలో వెల్‌లోకి వస్తే సభ నుంచి సస్పెండ్ చేసేవారన్నారు. కానీ ఇప్పుడు వాళ్ల పెట్టిన నిబంధనలనే వాళ్ల కాలరాస్తున్నారని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసిన వీళ్ళు ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారు. సంగారెడ్డిలో బేడీలు వేసిన అధికారులపై ఈ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందన్నారు.

# ఐటీ రంగమనేది టాలెంట్ ఆధారంగా నడుస్తుంది..



**శాసనసభ /హైదరాబాద్ :** రాష్ట్ర ఐటీ రంగం అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని శాసన మండలిలో మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌కి హైదరాబాద్‌లో గ్లోబల్ సమీట్ నిర్వహించామన్నారు.అంతర్జాతీయ సంస్థలన్నీ తీసుకురావడంతో పాటు స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరముందని తెలిపారు. ఐటీ రంగమనేది టాలెంట్ ఆధారంగా నడుస్తుందని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఐటీ ఉద్యోగాలు పొందేందుకు స్కిల్ ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. స్కిల్స్ ఉన్న వారు ఇప్పటికే ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 3 లక్షలకు ఐటీ ఎగుమతులు చేరాయని మండలిలో మంత్రి శ్రీధ్ తెలిపారు. ఫాక్స్ కాన్ మల్టీ నేషనల్ కంపెనీ ఎక్కడికి పోలేదు రాష్ట్రంలోనే ఉందన్నారు. త్వరలోనే ఫాక్స్ కాన్ మల్టీ నేషనల్ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతుందన్నారు. టీఎస్ ప్రైడ్ యధావిధిగా కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం
## అందజేసిన బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 17 :** రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచన మేరకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నల పై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి,నల్ల జెండాలతో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేష్, మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గ రాములు,మున్సిపాలిటీ అధ్యక్షుడు అల్వాల్ వెంకట్ రెడ్డి,కౌన్సిలర్ ఆకుల యాదగిరి, కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ భరత్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీష్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్,జిల్లా నాయకులు కర్నే అరవింద్, వార్డ్ మెంబర్ వీరేష్,మండల యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రేమ్, మున్సిపల్ వార్డు అధ్యక్షుడు కరుణాకర్,మహేష్,మాజీ వార్డ్ మెంబర్ గోపాల్, మాజీ ఎంపిటిసి మైసయ్య,నాగన్ పల్లి టిఆర్ఎస్ అధ్యక్షులు ఏదుల అంజయ్య,మహేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 4, 5 తేదీల్లో శంకర్ పల్లిలో ఇస్తెమా కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలి
## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 17 :** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లిలో జనవరి 4,5 తేదీలలో నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శంకర్ పల్లిలో జనవరి 4,5 తేదీలలో నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముస్లిం మత పెద్దలు, అధికారులతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, మత పెద్దలు సమన్వయంతో పని చేస్తూ ఇస్తేమ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా కృషి చేయాలన్నారు. ఇస్తేమా కార్యక్రమానికి లక్షలాది మంది హాజరు అవుతున్న నేపథ్యంలో డివైడర్లతో కూడిన విస్తీర్ణమైన రోడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇస్తేమా కార్యక్రమం విజయవంతం దిశగా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంచి నీరు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ తెలిపారు. విద్యుత్తు అంతరాయం లేకుండా తగినన్ని ట్రాన్స్ఫార్మర్లను, పోల్స్, వైరింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తగినన్ని మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనుల విషయంలో పెద్ద మొత్తంలో సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. లైటింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు సంబంధిత అధికారులు తమకు నిర్దేశించిన పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య, తెలంగాణ మైనారిటీల రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషనల్ సొసైటీ వైస్ చైర్మన్,ప్రెసిడెంట్ మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ, ఆర్డీవో చంద్రకళ, డిఎండబ్ల్యుఓ నవీన్ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ఈఈ ఆర్.డబ్ల్యుఎస్ రాజేశ్వర్, మిషన్ భగీరథ అధికారులు, తహసిల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు,ముస్లిం మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ తత్వమే క్రీస్తు సందేశం

- చింతపల్లి మండల కేంద్రంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు
- వేడుకలకు హాజరైన క్రీస్తు విశ్వాసులు



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 17 :** చింతపల్లి మండల కేంద్రంలో మంగళవారం సాయంకాల సమయంలో సెమిక్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఎర్ర జగన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మండల కేంద్రంలోని ఎస్ బి ఐ పక్కన ఉన్న చర్చి ఆవరణలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిరాకిల్ డివిజన్ ప్రెసిడెంట్ డాక్టర్ కోనేరు ప్రభు ప్రసాద్ హాజరై మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. సర్వ మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ప్రేమకు శాంతికి ప్రత్యేక క్రిస్మస్ అని, ఏసుక్రీస్తు జన్మదినం అతి పెద్ద పండుగ అని, క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని క్రీస్తును ఆరాధిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.క్రీస్తు ఆశీస్సులు మన అందరికీ ఉండాలని కోరినట్లు చెప్పారు. క్రీస్తుపై పలువురు ఆలపించిన గీతాలాపనలు (సంగీత విభావరి) అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ ఎజ్రా ఫాస్టర్ దయాపతి, ఎలీషా, ఇజ్రాయిల్, సామెల్ ,సామెల్ రాజు, ప్రసాద్, స్టీఫెన్, క్రీస్తు విశ్వాసులు, క్రిస్టియన్ సోదర సోదరీమణులు, పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బల్దియా ఎన్నికలు..ఏడాది ఆలస్యం?



**శాసనసభ / హైదరాబాద్ :** నిర్ణీత సమయం కన్నా బల్దియా పాలకవర్గ ఎన్నికలు ఒక ఏడాది ఆలస్యం కానున్నాయా.. ప్రభుత్వం తీరును చూస్తే అధికార వర్గాలు అవుననే అంటున్నాయి.మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలను గ్రేటర్‌లో విలీనం చేయడం, బల్దియాను మళ్లీ విడదీయడానికి సమయం పట్టే అవకాశం ఉండటంతోనే జాప్యం జరగనుందని అంటున్నారు. మరో వైపు గ్రేటర్ హైదరాబాద్‌ను ఓఆర్ఆర్ వరకు విస్తరింపజేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. తాజాగా శివారులోని 51 గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనంచేస్తూ గెజిట్ విడుదలచేసింది. వచ్చే జనవరిలో మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు జీహెచ్ఎంసీలో కలిసిపోతాయి. మరో ఏడాదికి జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు పూర్తవుతుంది. అనంతరం జనాభా లెక్కలు, డివిజన్ల పునర్విభజన, నగరాన్ని ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలనే అంశాలపై సర్కారు నిర్ణయం తీసుకుంటుంది. అదంతా జరిగేందుకు ఏడాది పడుతుంది. అనంతరం కొత్త మహా నగరపాలక సంస్థలు ఏర్పడుతాయి. అంటే.. ప్రస్తుత గ్రేటర్ పాలకమండలి గడువు పూర్తయ్యాక.. మళ్లీ జీహెచ్ఎంసీ పేరుతో ఎన్నికలు జరగవు. ఏడాదయ్యాక కొత్త నగరపాలక సంస్థలకే ప్రభుత్వం ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తుంది. నయా పాలకమండళు 2027లో కొలువుదీరుతాయి.

**సవాళ్ల సవారీ మొదలు**

శివారు పురాలు గ్రేటర్‌లో కలిశాక పలు సవాళ్లు ఎదురుకానున్నాయి. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధి 625 చదరపు కి.మీ విస్తీర్ణంలో విస్తరించి ఉంది. విలీనం తర్వాత విస్తీర్ణం 2,500 చ.కి.మీ వరకు పెరగనుంది. దానికి తగ్గట్టుగా సర్కిళు, జోన్ల పరిధిని నిర్ణయించాలి.ఇదే సమయంలో డివిజన్లు, అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన మొదలుకావచ్చనే ఊహాగానాలున్నాయి. 2026లో జనాభా లెక్కల నివేదిక వస్తుందన్న అంచనాలు నిజమైతే పునర్విభజన ప్రక్రియ చకచకా జరుగుతుంది.

**రాష్ట్రమంతా అప్పుడే..**

వచ్చే జనవరితో మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల పాలకమండలి గడువు పూర్తవనుంది.ఆ సమయంలో నగర శివారులోని 7 కార్పొరేషన్లు, 20 మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి, వారి ద్వారా ఆయా స్థానిక సంస్థలను గ్రేటర్‌లో విలీనం చేయాలని సర్కారు నిర్ణయించింది. తరువాతే ఆయా సంస్థల ఎన్నికలపై సర్కారు నిర్ణయం తీసుకుంటుందని సమాచారం.

**రెండా.. నాలుగా!**

మహా విలీనం తర్వాత జీహెచ్ఎంసీని ఎన్ని భాగాలు చేయాలన్న అంశంపై సర్కారు ఆలోచన చేస్తూనేఉంది. దిల్లీ మాదిరి తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ నగరపాలక సంస్థలను ఏర్పాటుచేయాలా.. హైదరాబాద్, సికింద్రాబాద్ పేర్లతో ఏర్పాటు చేయాలా అని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించాల్సి ఉంది. ఓఆర్ఆర్ హద్దుగా గ్రేటర్‌ను విస్తరించినట్టే.. మూసీనది హద్దుగా నగరాన్ని విభజిస్తే.. చెరగని సరిహద్దులతో పరిపాలన జరపవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# ఎన్టీఆర్ గార్డెన్‌లో అసెంబ్లీ నిర్మాణం జరిగితే బాగుంటుంది.. ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు



**శాసనసభ / హైదరాబాద్ :** నూతన అసెంబ్లీ నిర్మాణంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నూతన అసెంబ్లీ అవసరమని.. సచివాలయం పక్కన ఎన్టీఆర్ గార్డెన్‌లో అసెంబ్లీ నిర్మాణం జరిగితే వ్యా బాగుంటుందన్నారు.అసెంబ్లీ లాబీలో మీడియా చిట్‌చాట్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. అసెంబ్లీ నిర్మాణానికి అవసరమైతే ఎఫ్‌టీఎల్ పరిధిని కుంచించవచ్చన్నారు. గోదావరి జలాలతో జంట నగరాలలోని కుంటలను నింపొచ్చన్నారు. సచివాలయం, అసెంబ్లీ, అమరవీరుల స్థూపం, హుస్సేన్ సాగర్ ఒడ్డున చూడ చక్కగా ఉంటాయన్నారు. సచివాలయం, అసెంబ్లీ పక్క పక్కన ఉంటే పాలన పరంగా బాగుంటుందన్నారు. తన మంత్రి పదవి అనేది అధిష్టానం చేతుల్లో ఉందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఈ-ఫార్ములా రేసింగ్‌పై విచారణ కోరుతూ
## ఏసీబీకి సీఎస్ లేఖ



**శాసనసభ / హైదరాబాద్:** ఈ-ఫార్ములా రేస్‌లో నిధుల దుర్వినియోగంపై విచారణ కోరుతూ ఏసీబీకి సీఎస్ శాంతి కుమారి లేఖ రాశారు. గవర్నర్ ఇచ్చిన అనుమతి లేఖను సీఎస్ జతచేసి పంపించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ-ఫార్ములా రేసు కోసం విదేశీ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా నిధులు బదలాయించారన్న కేసులో విచారణకు గవర్నర్ సోమవారం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సీఎస్ ద్వారా ఏసీబీకి లేఖ పంపుతామని ప్రభుత్వం పేర్కొంది. ఏసీబీకి వెంటనే లేఖ రాయాలని సీఎస్‌ను కేబినెట్ ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే ఏసీబీకి సీఎస్ లేఖ పంపారు.ఈ క్రమంలో ఏసీబీ ఈ-ఫార్ములా రేస్‌లో నిధుల దుర్వినియోగంపై విచారణ జరపనుంది. కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడంతో ఏసీబీ అధికారులు త్వరలోనే నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక, 2023 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో ఈ-ఫార్ములా కారు రేసు నిర్వహణకు సంబంధించిన రూ.55 కోట్ల చెల్లింపులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే.

TELANGANA SHASANA SABHA
శాసనసభ
తెలుగు దినపత్రిక
బుధవారం 18 డిసెంబర్ - 2024

# చేతికి బేడీలు, నల్ల చొక్కాలతో బీఆర్ఎస్ వినూత్న నిరసన..



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలు వినూత్న నిరసన చేపట్టారు. నల్ల చొక్కాలు, చేతికి సంకెళ్లు వేసుకుని అసెంబ్లీకి వచ్చారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి.అయితే లగచర్ల ఘటనలో రైతులకు సంకెళ్లు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా విపక్ష బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో నిరసనకు దిగారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావుతో పాటు ఎమ్మెల్యేలంతా నల్లచొక్కాలు, చేతులకు బేడీలతో అసెంబ్లీకి వచ్చారు. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం లాటి రాజ్యం లూటీ రాజ్యం. రైతులకు బేడీల సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు అంటూ పలు నినాదాలు చేస్తూ అసెంబ్లీలో నిరసన తెలిపారు.కాగా, అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో లగచర్ల, దిలావర్‌పూర్, రామన్నపేటతోపాటు పలు ఘటనలపై అసెంబ్లీలో చర్చ జరపాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ, రైతుల అరెస్టులపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ అంశాలపై సభలో చర్చించేందుకు అనుమతించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ స్పీకర్‌కు వాయిదా తీర్మానాన్ని సమర్పించారు.

# హైదరాబాద్‌లో విషాదం..

## 7వ తరగతి విద్యార్థి ఆత్మహత్య..



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. హైదరాబాద్‌లో ఇద్దరు ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే ఇవాళ మరో విద్యార్థి ఆత్మహత్య సంచలనంగా మారింది.హయత్ నగర్ పరిధిలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది.లోహిత్ అనే విద్యార్థి హయత్ నగర్ లోని నారాయణ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుకుంటున్నారు. అక్కడే హాస్టల్లో వుండి చదువు కొనసాగిస్తున్నట్లు సమాచారం. అయితే సోమవారం రాత్రి హాస్టల్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఫ్రెండ్స్ వెళ్లి లోహిత్ వున్న గది తలుపులు కొట్టిన ఎంతకూ తీయక పోవడంతో పాఠశాల సిబ్బందికి తెలిపారు. దీంతో లోహిత్ గది వద్దకు వచ్చిన సిబ్బంది గది తలుపులు తెరిచి చూడగా లోహిత్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది లోహిత్‌ను ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం లోహిత్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. షాక్ తిన్న లోహిత్ కుటుంబ సభ్యులు పాఠశాలకు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. పాఠశాల సిబ్బందితో లోహిత్ కుటుంబ సభ్యులు, బంధువులు వాగ్వాదానికి దిగారు. తమకు న్యాయం చేయాలని పాఠశాల ఎదుట బైఠాయించారు.దీంతో రంగంలోకి దిగిన పోలీసులు హాస్టల్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహిళా మంత్రితో కేటీఆర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేయించారు..



శాసనసభ / హైదరాబాద్ : మహిళా మంత్రితో కేటీఆర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేయించారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కె.పి.వివేకానంద గౌడ్ మీడియా పాయింట్ లో మాట్లాడుతూ..పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పేరును బాంబులేటి శ్రీనివాస్ రెడ్డి గా మార్చుకోవాలన్నారు. కేటీఆర్ ను ఫార్ములా ఈ రేస్ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేశారన్నారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో ఇరికించే ప్రయత్నం చేశారన్నారు. కేటీఆర్ బామ్మర్ది ఇంట్లో డ్రగ్స్ ఉన్నాయని ఇరికించే ప్రయత్నం చేశారన్నారు. మహిళా మంత్రితో కేటీఆర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేయించారన్నారు.

# ఓటర్లు ప్రతి ఏడాది ఏదో ఎన్నిక కోసం పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదు

జమిలి ఎన్నికల ప్రతిపాదన 2029-30లో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చిన తర్వాత ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ప్రతి ఏడాది పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదని మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అన్నారు. ఒకేసారి ఎన్నికలు ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల ప్రక్రియకు అది మరింత ఊతమిస్తుందన్నారు. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తరుణంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.కోల్‌కతాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఓట్ల కోసం ప్రతి సంవత్సరం నేతలు రావడం పట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. తరుచూ అలాంటి పరిస్థితిని ప్రజలు కోరుకోవడం లేదని వ్యాఖ్యానించారు. జమిలి ఆర్థికాభివద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న జీడీపీకి అదనంగా మరో 1.5 శాతం పెరుగుతుందన్నారు.తద్వారా భారత్ ప్రపంచ మూడో లేదా నాలుగో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ చైర్మన్‌గా అనేక రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమయ్యానని వెల్లడించారు. ఇందుకు సంబంధించి 18 వేల పేజీల నివేదిక అందరికీ అందుబాటులో ఉందన్నారు. గ్రంథాలయాలకు వెళ్లకుండానే ఒక మౌస్ క్లిక్‌తో వాటన్నింటిని చూడవచ్చన్నారు.

# దమ్ముంటే రైతులకు ఇచ్చిన హామీలపై చర్చ పెట్టాలి..



శాసనసభ / హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శాసనసభను కూడా వాళ్ళ అబద్ధాలను నిజాం చేసుకునేందుకు వాడుకుంటున్నారని ఆరోపించారు.స్పీకర్ కూడా వారికి రూల్స్ తెలియజేసే ప్రయత్నం చేయడం లేదన్నారు. లగచర్ల రైతుల సమస్యపై చర్చించడానికి సమయం అడిగామని.. కానీ స్పందించడం లేదన్నారు. రైతుల సమస్య కంటే టూరిజం ఎక్కువైందా అంటూ జగదీష్ రెడ్డి ప్రశ్నించారు.కేవలం ఢిల్లీ, జైపూర్, కొరియా వెళ్లే దానిపై శ్రద్ధ ఉందని.. కేటీఆర్‌పై ఎలా కేసు పెట్టాలనే దానిపై ఆలోచిస్తున్నారన్నారని మండిపడ్డారు. దమ్ముంటే రైతులకు ఇచ్చిన హామీలపై చర్చ పెట్టాలని సవాల్ విసిరారు. మహిళలకు ప్రకటించిన హామీలపై చర్చ పెట్టాలంటూ డిమాండ్ చేశారు. 6 గ్యారెంటీలపై చర్చ పెట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే శాసన సభలో చర్చ పెట్టాలని ఛాలెంజ్ విసిరారు. శాసన సభను చూసి కాంగ్రెస్ భయపడుతుందని ఎద్దేవా చేశారు. బిల్లులు ఆమోదం చేసుకోవడానికి మూడు నాలుగు రోజులు అసెంబ్లీ నడిపిద్దాం అనుకుంటున్నారని ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రతి ఫైల్‌పై చర్చకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు. చర్చకు కేటీఆర్ వస్తాడని.. దమ్ముంటే రేవంత్ రెడ్డి చర్చ పెట్టాలన్నారు. చర్చ పెట్టమంటే సభ వాయిదా వేసి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మా గొంతు నొక్కినా ప్రజా క్షేత్రంలో పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు: మంత్రి కోమటి రెడ్డి



శాసనసభ / హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్ చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామావు చేసింది పెద్ద తప్పు అని, ఆయన జైలుకు వెళ్ళక తప్పదని అన్నారు. కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు.కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. శబరికి వెళ్లి కేటీఆర్ అరెస్టు అయితే బెయిల్ రావాలని మొక్కుతారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్‌కు బెయిల్ వచ్చే ఛాన్స్ లేదని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.కాగా ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసు లో బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్ అరెస్ట్‌పై రాజకీయవర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. మరోవైపు ఎలాంటి విచారణకైనా సిద్ధమని కేటీఆర్ అంటున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకే ఈ కారు రేసింగ్ నిర్వహించామని కేటీఆర్ అన్నారు.అధికారులకు సంబంధం లేదని.. పూర్తి బాధ్యత తనదేనని కేటీఆర్ ప్రకటించారు.దమ్ముంటే ప్రభుత్వం అరెస్ట్ చేసుకోవచ్చని అన్నారు. కొన్నాళ్ళు జైలులో ఉంటే ఏమవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. జైల్లో యోగా చేసుకుని ఫిట్‌గా అయివస్తానని కేటీఆర్ గతంలో అన్నారు. జైలు నుంచి వచ్చాక పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునందుకే కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేశారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇంకోవైపు కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజల్లోకి తీసుకువెళతామని కారు పార్టీ నేతలు పేర్కొన్నారు.కాగా ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారం పూర్తిస్థాయిలో మాజీ మంత్రి కేటీఆర్ మెడకు చుట్టుకోనుంది.ఈ అంశంలో చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కారు నిర్ణయించింది.ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.ఇప్పుడు ఈ వ్యవహారాన్ని ఏసీబీకి అప్పగించారు..నేడో రేపో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయనుంది..ఈ మేరకు క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది.. సోమవారం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత మధ్యాహ్నం 4.10 గంటల నుంచి 8 గంటల వరకూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రి వర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు.ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రులకు తెలిపారు.అనంతరం ఈ అంశంపై మంత్రుల అభిప్రాయాన్ని సీఎం తెలుసుకున్నారు.

# లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు..ప్రవేశపెట్టిన ప్రధాని మోదీ సర్కారు

దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతున్న జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ఈ బిల్లును ఇవాళ (మంగళవారం) లోక్‌సభలో ప్రవేశపెట్టారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లును 129వ రాజ్యాంగ సవరణ బిల్లుగా కేంద్రం ప్రతిపాదించింది.ఈ బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ విమర్శల దాడికి దిగారు. ప్రతిపాదిత బిల్లు లోక్‌సభ శాసన సామర్థ్యానికి మించినదని, దీనిని తక్షణమే ఉపసంహరించుకోవాలని మనీశ్ తివారీ డిమాండ్ చేశారు. నియంతృత్వ పోకడకు ఈ బిల్లు నిదర్శనమని ఎస్పీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ అన్నారు.

**వ్యతిరేకించిన విపక్ష పార్టీలు**

కాంగ్రెస్, సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఇండియన్ యూనియన్ ముస్లీం లీగ్(ఐయూఎంఎల్), శివసేన (యూబీటీ) బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపించాలని విపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ బిల్లు ఓటు హక్కుపై దాడి చేయడమేనని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ వ్యతిరేకించారు. ఈ బిల్లును జేపీసీకి పంపించాలని ఆయన డిమాండ్ చేశారు.

**సమర్థించిన టీడీపీ** వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును ఎన్డీయే ప్రభుత్వ భాగస్వామి అయిన టీడీపీ పార్టీ సమర్థించింది. లోక్‌సభ, అసెంబ్లీకి ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు పార్టీ సమ్మతం తెలిపింది.

# హరీశ్‌రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు

**చర్చకు మేం సిద్ధమే: భట్టి**

అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలనే సభలో శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటి అప్పులు చేయడం లేదని చెప్పారు. స్పీకర్ అనుమతితో ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో హరీశ్‌రావుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "సత్యదూరమైన మాటలతో ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేయొద్దు. సభను తప్పుదోవ పట్టించొద్దు. గత ప్రభుత్వ లోపాలను ప్రజలకు తెలియజెప్పేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. భారాస హయాంలో దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారా? తీసుకునే అప్పుల విషయంలో మేం దాచుకోకుండా చెప్పాం. మీరు మాత్రం అప్పట్లో దాచిపెట్టారు" అని విమర్శించారు.మాకే నీతులెందుకు చెబుతున్నారంటూ స్పీకర్‌ను ఉద్దేశించి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై భట్టి అభ్యంతరం తెలిపారు. సభాపతిని శాసించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. "బీఏసీ సమావేశంలో హరీశ్‌రావు లేచి కాగితాలు పడేసి బయటకు వెళ్లారు. భారాస హయాంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పీకర్‌గా ఉన్నప్పుడు ఏ నిబంధనలు పాటించారో ఇప్పుడూ అవే పాటించాలి కదా! సభ ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై సభాపతి నిర్ణయం తీసుకుంటారని భారాస హయాంలో మాకు చెప్పారు. ఇప్పుడు ఎందుకు దాన్ని పాటించరు? సభాపతి స్థానాన్ని అందరూ గౌరవించాలి.. నియమాల ప్రకారం నడుచుకోవాలి" అని భట్టి అన్నారు.అనంతరం హరీశ్‌రావు స్పందిస్తూ రూల్స్ బుక్ ఆధారంగానే తాను మాట్లాడినట్లు చెప్పారు. సభను తప్పుదోవ పట్టించేందుకే భట్టి విమర్శలు చేశారన్నారు. అప్పులపై ఈ సమావేశాల్లోనే చర్చకు అనుమతించాలని స్పీకర్‌ను కోరారు.

( మొదటి పేజీ తరువాయి )

# ఆ నిర్మాణాలను కూల్చబోం:

## హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి తాము వెళ్లబోమని, కానీ హైడ్రా ఏర్పడిన తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను మాత్రం కూల్చివేస్తామని కమిషనర్ (హైడ్రా) రంగనాథ్ తెలిపారు. అంటే జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు.మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ... గతంలో అనుమతి తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న నిర్మాణాల వైపు తాము వెళ్లబోమన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు మాత్రం తప్పదన్నారు. కొత్తగా అనుమతులు తీసుకుంటే హైడ్రా పరిశీలిస్తుందని తెలిపారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా పని చేస్తోందన్నారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని స్పష్టం చేశారు. పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేస్తోందనేది తప్పుడు ప్రచారమని, అలాంటి ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు.

# రాష్ట్రపతి ముర్ముకు హైదరాబాద్‌లో గవర్నర్, సీఎం ఘన స్వాగతం

.రాష్ట్రపతి హకీంపేట నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్ వచ్చారు. రాష్ట్రపతి రేపు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హెూం కార్యక్రమం నిర్వహిస్తారు.

# లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదు?.. సంధ్య థియేటర్‌కి షోకాజ్ నోటీసులు

సంధ్య 70ఎంఎం, 35ఎంఎం రెండు థియేటర్లు ఒకేచోట ఉండగా, వీటిలో దాదాపు 2,520 సీటింగ్ కెపాసిటీ ఉంది. మహిళలు థియేటర్‌లోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఎంట్రీ, డిస్‌ప్లే బోర్డులు ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ప్రేక్షకులు థియేటర్‌లోకి వెళ్లేందుకు ఒకటే మార్గం ఉంది. ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చే విధంగా ప్రోత్సహిస్తోన్న యాజమాన్యం .. రద్దీని నియంత్రిచేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందడం, బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఈ కేసులో ఇప్పటికే అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. తాజాగా సంధ్య థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు ఇచ్చారు.

# ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 1,27,208 కోట్లు

ఈ రోజుకు కలిపితే ఇంకో రూ. 3 వేల కోట్లు పెరిగింది. అంటే ఎఫ్ఆర్‌బీఎం కింద రూ. 55, 277 కోట్లు తీసుకున్నట్లు రిపోర్టు ఉంది. కార్పొరేషన్ గ్యారెంటీల కింద రూ. 61,991 కోట్లు, మరో రూ. 10,099 కోట్లు గ్యారెంటీలు లేకుండా తీసుకున్నారు. మొత్తంగా ఈ ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పు ఎంతంటే రూ. 1,27,208 కోట్లు.. ఇలానే కొనసాగితే 5 ఏళ్లలో అయ్యే అప్పు రూ. 6,36,040 కోట్లు అని హరీశ్‌రావు తెలిపారు.

# నారాయణ స్కూలులో ఏడో తరగతి విద్యార్థి ఆత్మహత్య

నారాయణ హైస్కూలులో దారుణం జరిగింది. క్లాస్ లీడర్ తో ఫిజిక్స్ టీచర్ కొట్టించాడనే ఆవేదనతో ఏడో తరగతి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్ రూంలో ఉరి వేసుకుని చనిపోయాడు. సోమవారం రాత్రి ఈ దారుణం చోటుచేసుకోగా.. యాజమాన్యం తమకు సమాచారం ఇవ్వలేదని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ కొడుకు మరణానికి న్యాయం చేయాలంటూ బంధువులతో కలిసి నారాయణ స్కూలు ముందు ఆందోళనకు దిగారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ శివారు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ రెసిడెన్షియల్ స్కూలులో లోహిత్ ఏడో తరగతి చదువుతున్నాడు. సోమవారం క్లాస్ రూంలో ఫిజిక్స్ టీచర్ లోహిత్ ను మందలించాడు. క్లాస్ లీడర్ తో లోహిత్ ను కొట్టించాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన లోహిత్.. హాస్టల్ రూంలో రాత్రి 11 గంటల ప్రాంతంలో ఉరి వేసుకున్నాడు. తోటి విద్యార్థులు గమనించి వార్డెన్ కు చెప్పగా.. లోహిత్ ను కిందకు దించి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయితే, అప్పటికే లోహిత్ చనిపోవడంతో స్కూలు యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది.లోహిత్ తల్లిదండ్రులు వనపర్తి జిల్లా రేవల్లి మండలం శానాయిపల్లి గ్రామంలో నివసిస్తున్నారు. కొడుకు చనిపోయిన విషయం పోలీసులు చెబితేనే తమకు తెలిసిందని, స్కూలు యాజమాన్యం తమకు సమాచారం ఇవ్వలేదని లోహిత్ తండ్రి మధుసూదన్ రెడ్డి చెప్పారు. ఫిజిక్స్ టీచర్ వేధింపుల వల్లే తన కొడుకు చనిపోయాడని, ఆ టీచర్ తో పాటు స్కూలు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మూసీ అభివృద్ధి అంశంపై ప్రభుత్వంపై కవిత ప్రశ్నల వర్షం

ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పిందన్నారు. ఏ తేదీన ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించారని ప్రశ్నించారు. మూసీ కోసం రూ.14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారని ప్రశ్నించారు.ఒకవేళ కేంద్రాన్ని, ప్రపంచ బ్యాంకును సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు? అని నిలదీశారు. సభను తప్పుదోవ పట్టిస్తే... అవసరమైతే ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతామని హెచ్చరించారు. మూసీ నదీ గర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని, కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవాస్తవమని తెలుస్తోందన్నారు.ఆ కుటుంబాలు వెళ్లిపోవడానికి సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని, ఇది వినడానికి హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.